నమస్తే తెలంగాణ
# నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
20 నవంబర్ 2024
పేజీలు 8

నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986

# మేనేజ్‌మెంట్ కోర్సులకు మెరుగైన మార్గం

## సీమ్యాట్- 2025

**మంచి కాలేజీలో మేనేజ్‌మెంట్ కోర్సులు చేయాలనుకుంటున్నారా? డిగ్రీ పూర్తి చేసి మేనేజ్‌మెంట్ కోర్సులవైపు చూస్తున్నారా? దేశంలోని సుమారు వెయ్యికి పైగా విద్యాసంస్థల్లో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో ప్రవేశాలు పొందడానికి జాతీయస్థాయిలో ఏటా నిర్వహించే సీమ్యాట్-2025 నోటిఫికేషన్‌ను ఎన్‌టీఏ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా ....**

### సీమ్యాట్

- కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (సీమ్యాట్). దీన్ని ఏటా జాతీయ స్థాయిలో నిర్వహిస్తారు. ఈ పరీక్షలో అర్హత సాధించిన వారికి దేశ వ్యాప్తంగా ఉన్న మేనేజ్‌మెంట్ ఏఐసీటీఈ అఫిలియేటెడ్/పార్టిసిపేటింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌లో ప్రవేశాలు కల్పిస్తారు. 2018 వరకు ఈ పరీక్షను ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఏఐసీటీఈ) నిర్వహించేది. 2019 నుంచి దీన్ని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తుంది. సీమ్యాట్ స్కోర్ ప్రకటించడం వరకే ఎన్‌టీఏ చేస్తుంది. ప్రవేశాలకు సంబంధించి సీమ్యాట్ స్కోర్‌ను అనుమతించే ఆయా కాలేజీలు వేర్వేరుగా ప్రకటనలు ఇస్తాయి. ఆయా కాలేజీలు వేర్వేరు పద్ధతిలో అంటే గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ, సీమ్యాట్ స్కోర్‌ను ఆధారం చేసుకుని తుది ఎంపికను చేసుకుంటాయి. వీటికి సంబంధించిన వివరాలు ఆయా కాలేజీల వెబ్‌సైట్లలో చూడవచ్చు.

**అర్హతలు**

- గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత. ప్రస్తుతం డిగ్రీ ఫైనల్ ఇయర్ పరీక్షలు రాయనున్న వారు కూడా ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు.

**వయస్సు:** అభ్యర్థులకు ఎటువంటి గరిష్ఠ వయోపరిమితి లేదు.

### పరీక్ష విధానం

- పరీక్ష పత్రం ఇంగ్లిష్ మీడియంలో మాత్రమే ఉంటుంది.
- 400 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు.
- పరీక్షలో క్వాంటిటేటీవ్ టెక్నిక్స్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్, లాజికల్ రీజనింగ్, లాంగ్వేజ్ కాంప్రహెన్షన్, జనరల్ అవేర్‌నెస్, ఇన్నోవేషన్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ నుంచి 20 ప్రశ్నల చొప్పున మొత్తం 100 ప్రశ్నలు ఇస్తారు.
- సరైన జవాబుకు 4 మార్కులు ఇస్తారు.
- నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు జవాబుకు ఒక మార్కు కోత విధిస్తారు.
- పరీక్ష కాలవ్యవధి మూడు గంటలు
- **రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, వరంగల్, కరీంనగర్

### ముఖ్యతేదీలు

- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 13
- **దరఖాస్తు ఎడిట్ చేసుకోవడం:** డిసెంబర్ 15-17 వరకు
- **పరీక్ష తేదీ:** 2025, జనవరి 25
- **వెబ్‌సైట్:** https://exams.nta.ac.in/CMAT

